## విలేకరులు కావలెను

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TEL TEL 12230

# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల సోమవారం 16 జూన్ 2025 పేజీలు : 4 వెల : 2.00


## తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రకటన
## త్వరలో ఉద్యోగాల భర్తీకి ఏర్పాటు..!




తెలంగాణ రాష్ట్ర ఉత్తర డిస్కమ్ (ఎన్పీడీసీఎల్) పరిధిలో 2,170, దక్షిణ డిస్కమ్ (ఎస్పీడీసీఎల్) పరిధిలో 2,005, తెలంగాణ ట్రాన్స్కోలో 703, తెలంగాణ జెన్కోలో 490 కొలువుల భర్తీకి త్వరలో నోటిఫికేషన్ వెలువడనున్నది. ఎన్పీడీసీఎల్లో 44 అసిస్టెంట్ ఇంజనీర్లు (ఏఈ), 30 సబ్ ఇంజనీర్, 2,090 జూనియర్ లైన్మెన్ (జేఎల్ఎం) పోస్టులు.. ఎస్పీడీసీఎల్లో 45 అసిస్టెంట్ ఇంజనీర్లు (ఏఈ), 30 సబ్ ఇంజనీర్లు, 1650 జూనియర్ లైన్మెన్ (జేఎల్ఎం) పోస్టులకు నియామకాలు చేపడతారు.ఇక తెలంగాణ ట్రాన్స్కోలో 437 అసిస్టెంట్ ఇంజనీర్లు (ఏఈ), 63 సబ్ ఇంజనీర్, 189 జూనియర్ లైన్మెన్ (జేఎల్ఎం), 14 జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్/జూనియర్ పర్సనల్ ఆఫీసర్ పోస్టులతో కలిపి 703 పోస్టులు రిక్రూట్ చేస్తారు. తెలంగాణ జెన్కోలో 175 ఏఈ, 150 సబ్ ఇంజనీర్, 165 జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్/జూనియర్ పర్సనల్ ఆఫీసర్/ కెమిస్ట్/ జూనియర్ పర్సనల్ అటెండెంట్ పోస్టులతో కలిపి 490 భర్తీ చేయనున్నారు. తెలంగాణ విద్యుత్ సంస్థల్లో.. బీటెక్/బీఈ పూర్తి చేసిన అభ్యర్థులతో 701 ఏఈ, పాలిటెక్నిక్లో ఎలక్ట్రికల్ డిప్లమా చేసిన అభ్యర్థులతో 509 సబ్ జూనియర్ ఇంజనీర్, ఐటీఐలో ఎలక్ట్రీషియన్ కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులతో భర్తీ చేస్తారు.

## జగిత్యాల జిల్లా కోరుట్లలో విషాదం...




జగిత్యాల జిల్లా కోరుట్లలో విషాదం నెలకొంది. వినాయకుని విగ్రహాల తయారీ కేంద్రంలో విద్యుత్ షాక్ తో పలువురు మృతి, కొంతమందికి తీవ్ర గాయాలు.క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.అసలేం జరిగిందంటే పట్టణంలోని వినాయక విగ్రహ తయారీ కేంద్రంలో తయారు చేసిన గణపతి విగ్రహాలను ఒక చోట నుంచి మరో చోటకు తరలిస్తున్న సమయంలో వీధిలో పైన ఉన్న 33 కేవీ వైర్లు తగలడంతో ప్రమాదం జరిగింది. అక్కడే ఉన్న స్థానికులు వెంటనే వైర్లను కర్ర సాయంతో పైకి లేపారు. ఈ ఘటనలో గాయపడ్డ తొమ్మిది మందిలో ఆస్పత్రికి తరలించే లోపే ఇద్దరు మృతి చెందారు. మరో ఏడుగురి పరిస్థితి విషమంగా ఉంది.ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. చనిపోయిన వారిలో ఇద్దరు బాలాజీ కళా ఆర్ట్స్ వినాయక తయారీ ఓనర్ అల్వాల వినోద్ తో పాటు మరో వర్కర్ నెలూట్ల బంటిగా గుర్తించారు. గాయపడిన వారిలో ఇద్దరు మహారాష్ట్ర, ఇద్దరు యూపీ వాసులు ఉన్నారు.

## భారత ప్రధానమంత్రి తొలిసారి సైప్రస్లో పర్యటన



దాదాపు 23 ఏళ్ల తర్వాత భారత ప్రధానమంత్రి సైప్రస్లో పర్యటించడం ఇదే తొలిసారి. పర్యటనలో క్రిస్టోడోలైడ్స్తో ప్రధాని మోదీ భేటీ కానున్నారు. వాణిజ్యం, టెక్నాలజీ, డిఫెన్స్, పునరుత్పాదక ఇంధనం, కౌంటర్ టెర్రరిజంతో పాటు ఇతర రంగాల్లో ఇరు దేశాల మధ్య సంబంధాలు బలోపేతం చేసేలా చర్చలు జరపనున్నారు.సైప్రస్ నుంచి ప్రధాని మోదీ నేరుగా కెనడాకు వెళ్లనున్నారు. అక్కడ జరగనున్న జీ7 సదస్సులో ఆయన పాల్గొననున్నారు. ఆ దేశ ప్రధాని మార్క్ కార్నీ ఆహ్వానం మేరకు జూన్ 16-17న కననాస్కిస్లో జరగనున్న జీ7 సదస్సుకు ప్రధాని మోదీ హాజరుకానున్నారు. ఈ సదస్సులో ప్రధాని మోదీ పాల్గొనడం ఇది ఆరోసారి. జీ7 దేశాధినేతలతో కూడా ప్రధాని మోదీ సమావేశం కానున్నారు. ఆ దేశాల్లోని అంతర్జాతీయ సంస్థల అధిపతులతో సాంకేతికత, ఆవిష్కరణ, ఇంధన భద్రత ఇతర అంశాలపై చర్చలు జరపనున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు రంగం సిద్ధం
## పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి




తెలంగాణాలో స్థానిక సంస్థల ఎన్నికలకు రంగం సిద్ధమైందని తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ నెలాఖరులోపు స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ రాబోతుందని అన్నారు. త్వరలో ఎన్నికల తేదీలు ప్రకటిస్తారని చెప్పారు.ఆదివారం మంత్రి పొంగులేటి ఖమ్మం జిల్లాలోని కూసుమంచిలో పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి పొంగులేటి పాల్గొన్నారు. అనంతరం కూసుమంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ముఖ్య నాయకులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలపై కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని అన్నారు. తొలుత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరుగుతాయని వెల్లడించారు. అనంతరం సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు ఉంటాయని పేర్కొన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి. గ్రామాల్లో నాయకుల మధ్య సఖ్యత ఉండాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. నాయకులు నేతలు ఎవరైనా ప్రజా సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఎన్నికలు రావడానికి మరో 15రోజుల గడువు మాత్రమే ఉందని అన్నారు. కాబట్టి ఆయా గ్రామాల్లో చిన్న చిన్న లోటుపాట్లు ఉంటే వాటిని సరిదిద్దుకుని ఎన్నికలకు సిద్ధం అవ్వాలని సూచించారు. రిజర్వేషన్ల ఆధారంగా ఎన్నికల్లో గెలిచే అవకాశాలు ఎక్కువ ఉన్న అభ్యర్థులను మాత్రమే ఎంపిక చేస్తామని స్పష్టం చేశారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి.రాబోయే వారం రోజుల్లోనే అర్హులైన రైతు సోదరులందరికీ కుంట నుంచి ఎన్ని ఎకరాలుంటే అన్ని ఎకరాల వరకు రైతు భరోసా ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. సన్నాలకు రైతు బోనస్ వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని అన్నారు. సంక్షేమ పథకాల ఆవశ్యకతను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత స్థానిక నాయకులదేనని చెప్పారు. మీ గ్రామాల్లో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించుకోవడమే కాదని వాటి నిర్మాణం పూర్తి చేయించే బాధ్యత కూడా నాయకులే తీసుకోవాలని కోరారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## బాసరలో తీవ్ర విషాదం...



బాసరలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. గోదావరి నదిలో స్నానానికి వెళ్లి ఐదుగురు మరణించారు. ఐదుగురు కూడా ఒకే కుటుంబానికి చెందిన వారుగా గుర్తించారు.వీరంతా హైదరాబాద్‌లోని బేగం బజార్‌కు చెందిన వారని అధికారులు తెలిపారు. గోదావరిలో ఆదివారం ప్రమాదవశాత్తు మునిగి చనిపోయారని తెలిపారు. రాజస్థాన్‌కు చెందిన మూడు కుటుంబాలు హైదరాబాద్ లో నివాసముంటున్నాయి.. దాదాపు 18 మంది బాసరలోని సరస్వతి అమ్మవారి దర్శనానికి వచ్చారు.. ఈ సందర్భంగా గోదావరిలో పుణ్య స్నానాలు చేస్తుండగా ఐదుగురు గల్లంతయ్యారు.మృతులు రాకేష్ (17), వినోద్ (18), రుతిక్ , మదన్ (18) గుర్తించారు. మరో యువకుడు గల్లంతయ్యాడు.. అతని కోసం గాలిస్తున్నారు. గోదావరిలో తేలిన ఇసుక మెటల వద్దకు చేరుకుని స్నానాలు చేస్తుండగా.. లోతైన ప్రాంతంలో మునిగి చనిపోయారని పోలీసులు తెలిపారు. నాలుగు మృతదేహాలను వెలికితీశారు.. మరొకరి ఆచూకీ లభించాల్సి ఉంది.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి వివరాలు సేకరించారు. గజ ఈతగాళ్ల సాయంతో మృతులను బయటకు వెలికి తీశారు. గోదావరి మొదటి ఘాట్ నుంచి అంబులెన్స్‌లో మృతదేహాలను భైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు. కాగా నాలుగు మృతదేహాలను వెలికితీశారని.. ఇంకొకరు నీటిలోనే ఉన్నారని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. మొత్తం 18 మంది విహార యాత్రగా అమ్మవారి దర్శనం కోసం బాసరకు వచ్చారని.. ఇంతలోనే ఈ ఘోరం జరిగిందని పేర్కొంటున్నారు.

## భూ నిర్వాసితులకు నష్ట పరిహార చెక్కుల పంపిణీ



**–ఇప్పటి వరకు 70 మందికి నష్టపరిహారం చెక్కులు అందించిన జిల్లా కలెక్టర్ నందీవ్ కుమార్ ఝా...**

**వేములవాడ , జూన్ 15 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

వేములవాడ పట్టణంలో ఆలయ రోడ్డు విస్తరణలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు ఆదివారం చెక్కులు పంపిణీ చేశారు. వేములవాడ తిప్పాపూర్ బ్రిడ్జి నుంచి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వరకు రోడ్డు విస్తరణ చేపట్టనున్న సందర్భంగా భూములు కోల్పోతున్న నిర్వాసితులకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, వేములవాడ ఆర్డీవో రాధాబాయి చెక్కులు పంపిణీ చేశారు వేములవాడలోని 20 మందికి చెక్కులు అందజేశారు. ఇప్పటిదాకా మొత్తం 70 మందికి చెక్కులు అందజేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.డి.సి. రాధాబాయి, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మన జాతి ఎమ్మార్పీఎస్ జెండానే మన ఆత్మ గౌరవ పథకం




**– మన మీద మన జాతి పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేద్దాం.**

**– జూలై 7 న ప్రతి ఊరిలో ఎమ్మార్పీఎస్ జెండావిష్కరణలు చేయాలి.**

**– ఎస్సీ వర్గీకరణ ఫలాలు మాదిగ విద్యార్థులు అందిపుచ్చుకోవాలి.**

**– అల్వాల్ నూతన గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా వెంకట్ రాములు ఏకగ్రీవంగా ఎన్నిక.**

**– ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ.**

**వనపర్తి జిల్లా,జూన్15(మన వార్త ప్రతినిధి జి.రవికుమార్)**

జులై 7 వ తేదీన ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి గ్రామంలో పెద్ద ఎత్తున జెండావిష్కరణలు చేసి వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ పిలుపునిచ్చారు. వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం అల్వాల గ్రామంలో ఎమ్మార్పీఎస్ మాదిగల చైతన్య సమావేశం జర్నలిస్ట్ మన్నెం అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ పాల్గొని వారు మాట్లాడుతూ...ఎస్సీ వర్గీకరణ కోసం సుదీర్ఘ కాలంగా కొనసాగిన ఉద్యమం అంతిమంగా విజయం సాధించిందని అన్నారు. మంద కృష్ణ మాదిగ పోరాటం వల్ల ఎస్సీ రిజర్వేషన్లలో 9% వాటా మాదిగలకు లభించిందని అన్నారు. ఈ కార్యక్రమం లో వెంకట్ రాములు,మన్నెం, సింగిరెడ్డి గట్టన్న,సింగిరెడ్డి పెంటన్న,వెంకటన్న,బుచ్చన్న,కృష్ణయ్య,లక్ష్మయ్య,రామచంద్రయ్య,ఉమేష్,మనేందర్,సురేష్, మైబు,రాజు, బాలస్వామి, నాగరాజు,ఆంజనేయులు, నరసింహ,గోకరయ్య,మేస్త్రి కొండన్న,రాములు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ప్రైవేట్ కన్వేయన్స్ డ్రైవర్లకు చట్టబద్ధ హక్కులను కల్పించాలి




**–ఏఐటీయూసీ రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య డిమాండ్...**

**భద్రాది కొత్తగూడెంజిల్లా జూన్ 15 (మనవార్త ప్రతినిధి)**

సింగరేణిలో పనిచేస్తున్న ప్రైవేటు కన్వేయన్స్ డ్రైవర్లకు చట్టబద్ధంగా హక్కులను కల్పించాలని,చట్టబద్ధంగా వేతనాలను చెల్లించేట్లు చర్యలు తీసుకోవాలని, చేస్తున్న పని ఆధారంగా వేతనాలను లెక్క కట్టాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య,ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ కిష్టాఫర్ లు డిమాండ్ చేశారు. ఆదివారం నాడు కొత్తగూడెం కార్పొరేట్ లో పనిచేస్తున్న ప్రైవేటు కన్వేయన్స్ డ్రైవర్ల జనరల్ బాడీ సమావేశాన్ని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ సింగరేణిలో జీవో ప్రకారం వేతనాలు చెల్లిస్తున్నట్లుగా లెక్కలలో చూపించి వాస్తవంగా పూర్తి వేతనాలు డ్రైవర్లకు చెల్లించడం లేదని,దీని మూలంగా ఒక్కొక్క డ్రైవరు నెలకు 5 నుంచి 6వేలు దాకా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతినెల ఏడవ తేదీ లోపు అందాల్సిన జీతాలు 15వ తేదీ తర్వాతనే యజమానులు చెల్లిస్తున్నారని,డ్రైవర్లకు ఉద్యోగ భద్రత లేక తీవ్ర అభద్రత భావంలో ఆందోళన చెందుతున్నారని అన్నారు. సింగరేణి యాజమాన్యం సిఎంపిఎఫ్ కింద 15 అడహక్ పేమెంటు పేరుతో కట్ చేసిన డబ్బుల సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరారు. గత మూడు సంవత్సరాల నుండి కటింగ్ అయినా సీఎంపీఎఫ్ డబ్బుల లెక్కలు ఇంతవరకు డ్రైవర్లకు చూపించకపోవడంతో ఆందోళన చెందుతున్నారని విమర్శించారు. ప్రైవేటు కన్వేయన్స్ డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి ఏఐటియుసి దశల వారి పోరాటాలకు సిద్ధమవుతుందని డ్రైవర్లందరూ ఐక్యంగా కలసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు జే మధు, ఇ.ప్రవీణ్,ఏ లక్ష్మీనారాయణ,ధనరాజ్, రంజిత్,యూసఫ్,విష్ణు,భవాని ప్రసాద్,వంశీ, బాలక్రిష్ణ,.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యుత్తమ మార్కులు సాధించిన తులసి



**– సన్మానించిన ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు.**

**వనపర్తి జిల్లా,జూన్15(మన వార్త ప్రతినిధి జి.రవికుమార్)**

వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం అల్వాల గ్రామనికి చెందిన పద్మ మన్నెంకొండ కూతురు నిరుపేద కుటుంబంలో పెరిగి పెద్దమందడి ప్రభుత్వ కళాశాలలో హెచ్ ఇసి గ్రూపులో వనపర్తి జిల్లాలోని అత్యుత్తమ మార్కులు సాధించినందుకు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు గ్రామ ఎమ్మార్పీఎస్ నాయకులు సన్మానించి శాలువతో ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ... భవిష్యత్తులో మంచి ఉన్నత చదువులు చదివి ఎదగాలని కోరారు. ఈ సన్మాన కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు, గ్రామ అధ్యక్షులు వెంకట్ రాములు,నాగరాజు, మన్నె,రాములు,ఆంజనేయులు,మనేందర్,మైబు,ఉమేష్,పద్మ,మన్నెంకొండ తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్లు కేంద్ర ఆమోదం లేకుండా, ప్రభుత్వం ఎన్నికల ప్రకటన చేస్తే, చట్టబద్ధత ఉంటుందా



**–బీసీలను మభ్యపెట్టకుండా,రాజకీయ లబ్ధికై ఆటలాడకుండా,చట్టబద్ధంగా రిజర్వేషన్లు అమలు చేయాలి...**

**–అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా...**

**వేములవాడ , జూన్ 15 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో మరియు విద్య,ఉపాధి,ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ, ఉభయ సభల్లో మార్చ్ 17 న ఏకగ్రీవంగా తీర్మానం చేసి గవర్నర్ ఆమోదంకై వేరు వేరుగా పంపిన రెండు బీసీ రిజర్వేషన్ బిల్లులు సుమారు మూడు నెలల నుండి గవర్నర్ గారి ఆమోదంతో కేంద్రానికి వెళ్ళాయా, లేదా వెలితే కేంద్ర ప్రభుత్వం ఆమోదం ఎందుకు తెలుపడం లేదన్న విషయం తెలియక బీసీ వర్గాలు అనేక అనుమానాలు పడుచున్నారని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ అన్నారు. ఒకవేళ గవర్నర్ ఆమోదంతో బీసీ రిజర్వేషన్ బిల్లులు కేంద్ర ప్రభుత్వ అనుమతి కొరకు పంపినట్లయితే,జూలై 21 నుంచి ఆగస్టు 12 వరకు జరుగు పార్లమెంట్ వర్షాకాల సమావేశాల వరకు బీసీ రిజర్వేషన్ బిల్లుల ఆమోదం పెండింగ్లో ఉండాల్సిందేనా,బీసీ రిజర్వేషన్ బిల్లుల ఆమోదానికి ప్రత్యామ్నాయ మార్గం చూడాలని ప్రభుత్వాలను నరేందర్ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ,కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి పంపిన బీసీ బిల్లులు కేంద్రం ఆమోదం పొందకుండానే చట్టబద్ధంగా,శాస్త్రీయంగా ఎన్నికలు నిర్వహించడం సాధ్యమా అని , ఇటీవల జరిగిన రాష్ట్ర కేబినెట్లో ఈ నెల ఆఖరున లేదా జూలై నెలలో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించుటపై చర్చించి నిర్ణయానికి వచ్చినట్లు,తదుపరి కేబినెట్లో తుది నిర్ణయం తీసుకోని ప్రకటన జారీ చేయనున్నట్లుగా ప్రచారం జరుగుచుండేనని నరేందర్ అన్నారు. ఏది ఏమైనప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికలు 42 శాతం బీసీ రిజర్వేషన్లతో చట్టబద్ధంగా, శాస్త్రీయంగా, నిర్వహించాలని,1995 లో బీసీ రిజర్వేషన్లతో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించడం జరిగిందని ,చట్టబద్ధంగా శాస్త్రీయంగా బీసీ రిజర్వేషన్లు ఖరారు చేయకుండానే, సర్పంచ్ ఎన్నికలు నిర్వహించడం జరిగిందని కొన్ని వర్గాలవారు కోర్టును ఆశ్రయించగా,కోర్టు ' స్టే ' విధించడంతో గెలుపొందిన సర్పంచ్ లకు ఆరు మాసాల వరకు అధికారం ఇవ్వకుండా,పాత సర్పంచ్ లనే పర్సన్ ఇన్చార్జులుగా కొనసాగించారని ,గతంలో జరిగిన సంఘటనను గుర్తుచేస్తూ,ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా, చట్టబద్ధంగా స్థానిక ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని పొలాస నరేందర్ కోరారు.

## మల్యాల మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులుగా మరాఠీ సత్తయ్య



**మల్యాల, జూన్ 15 (మన వార్త ప్రతినిధి)**

మల్యాల మండల మున్నూరు కాపు సంఘం నూతన అధ్యక్షునిగా మరాఠి సత్తయ్య ఎన్నికయ్యారు. ఆదివారం మండలంలోని కులస్తులు నిర్వహించిన సమావేశంలో గౌరవ అధ్యక్షులుగా నెల్ల రాజేశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా నులుగొండ సురేష్, రౌతు రవి, ప్రధాన కార్యదర్శిగా వెలుగొండ గంగాధర్, దిండు ప్రవీణ్, కోశాధికారిగా మరాఠి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి దొనకంటి గంగాధర్, గాండ్ల మల్లేశం, ముదాం మల్లేశం, సలహాదారులుగా కొల్లూరి గంగాధర్, వంగలి రమేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారిని పలువురు కులస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో జనగాం రాములు, గాండ్ల భూమేష్, సంకుర్తి సునీల్, మున్నూరు కాపు కుల సభ్యులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ పిఆర్ఓ ఆదిమూలం సురేష్...



**–శాలువాలతో సత్కరించిన ఆలయ నిర్వాహకులు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 15 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని పగిడిపల్లి గ్రామ సమీపంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో ఆదివారం రోజు ఉదయం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య పిఆర్ఓ ఆదిమూలం సురేష్ కుటుంబ సభ్యులతో కలసి శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఆది వారం కావడంతో భక్తుల సందడి నెలకొన్నది. తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి విచ్చేసిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని , రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా పిఆర్ఓ సురేష్ వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ తోటకూర వెంకటేష్ యాదవ్ , యూత్ కాంగ్రెస్ నాయకులు క్యాసాగళ్ల చందు , ఆదిమూలం వీరస్వామి , దికొండ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి వారి దివ్య విమాన రథోత్సవం....



**–దేవివ్యమానంగా స్వర్ణగిరీశున్ని నిత్య కళ్యాణ మహోత్సవం...**

**–శోభాయమానంగా శ్రీనివాసుడి తిరి వీధి ఉత్సవ సేవ...**

**–స్వర్ణగిరిలో 3500 మంది భక్తులు అన్న ప్రసాదం స్వీకరణ...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 15 / మన వార్త జిల్లా ప్రతినిధి**

కలియుగ ప్రత్యక్ష దైవమైన యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో నేటి ఉదయం సుప్రభాత సేవతో మొదలుకొని రాత్రి ఏకాంత సేవ వరకు పలు కార్యక్రమాలను చేపట్టినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు , ఆలయ చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు , ఆలయ ప్రధాన అర్చకులు శ్రవణాచార్యులు తెలిపారు. ఉదయం 10:30 లకు శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్న ఖచిత స్వర్ణాభరణాలతో , పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో స్వామివారి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 3500 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించడం జరిగింది. సాయంత్రం 6 గంటలకు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తులు తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారు దేదిప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం 6:30 లకు గోదాదేవి పద్మావతి అలివేలు మంగమ్మల సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య విమాన రథోత్సవం భక్తుల గోవింద నామాల నడుమ ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చక స్వాములు శ్రీ స్వామి వారికి కర్పూర మంగళ హారతులను సమర్పించగా శ్రీవారిని భక్తులు నయనానంద కరంగా దర్శించుకున్నారు. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

## శ్రావణ నక్షత్రం సందర్భంగా స్వర్ణగిరి క్షేత్రంలో గిరి ప్రదక్షణ....



**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 15 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి తిరుమల శ్రీ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకొని ఆదివారం రోజు ఉదయం ఆలయ ప్రధాన ద్వారం అనంతరం స్వామివారి పాదాల వద్ద ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారి శ్రవణా నక్షత్రం సందర్భంగా సుమారు 600 మంది భక్తులు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నామాలను పటిస్తూ గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక క్యూ లైన్ ల ద్వారా భక్తులకు దర్శన భాగ్యాన్ని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు , చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణల ఆదేశాల మేరకు ఆలయ సిబ్బంది కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలకు కళాశాలలకు ఇచ్చిన సెలవులు ముగుస్తున్న నేపథ్యంలో స్వర్ణగిరి దివ్య క్షేత్రానికి భక్తుల సందడి నెలకొంది. స్వామివారి ధర్మ దర్శనానికి మూడు గంటల సమయం , శీఘ్ర దర్శనానికి రెండు సమయం పడుతుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. గిరి ప్రదక్షణలో పాల్గొనుచున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలవకుండా మంచినీటి సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్నాకర్త మానేపల్లి రామారావు తెలిపారు. భక్తుల దర్శనం అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

## ఛాయ్ మిల్లెట్ మార్ట్ ను ప్రారంభోత్సవం




**- మాజీ జెడ్పిటిసి కృష్ణయ్య యాదవ్...**

**వనపర్తి జిల్లా,జూన్15(మన వార్త జి.రవికుమార్)**

వనపర్తి జిల్లా మదనాపురం మండలం కొత్తపల్లి గ్రామంలో అనుమోని ఆనంద్ చాయ్ మరియు మిల్లెట్ మార్ట్ ను ప్రారంభించిన మదనాపురం మండల మాజీ జెడ్పిటిసి కృష్ణయ్య యాదవ్.వీరితో పాటు మదనాపురం మండల టౌన్ ప్రెసిడెంట్ బాలకృష్ణ ,కొత్తపల్లి గ్రామ సర్పంచ్ రమేష్ ,లక్ష్మీకాంత రెడ్డి,మాసన్న,రాజ్ కుమార్, గడ్డమీది రవికుమార్ ,రాయుడు, పెదనాగన్న,శేఖర్ రెడ్డి,అంజన్న, వెంకటన్న,కురుమూర్తి,మరియు బిఆర్ఎస్ నాయకులు, యువకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జనావాసాల్లోకి నెమలి, అటవీశాఖ అధికారులకు అప్పగించిన గ్రామస్తులు...



**నార్సింగి జూన్ 15 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో శనివారం రాత్రి జాతీయ పక్షి నెమలి కనువిందు చేసింది. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు సమీప అటవీ ప్రాంతాల నుంచి నెమళ్లు జనావాసాల్లోకి వస్తున్నాయి. నార్సింగి శివారులోని అటవీ ప్రాంతం నుంచి ఓ నెమలి నార్సింగ్ గ్రామానికి చెందిన శ్రీధర్ రెడ్డి అనే వ్యక్తి ఇంటి పరిసరాల్లో వచ్చి వాలింది. నేరుగా ఇంట్లోకి వెళ్లి కాసేపు సందడి చేసింది. ఇంట్లోకి వచ్చిన నెమలిని చూసిన స్థానికులు ఆసక్తిగా అది ఏం చేస్తుందో అని చూశారు. కొద్దిసేపటికి అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాగా అటవీ శాఖ అధికారులకు వచ్చి నెమలిని తీసుకెళ్లారు.

## బోనమెత్తిన ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం



**మల్యాల, జూన్ 15(మన వార్త ప్రతినిధి)**

మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఆదివారం గ్రామ దేవత పోచమ్మ తల్లికి మహిళలు సామూహికంగా బోనాలను సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరై మహిళలతో కలిసి బోనమెత్తుకొని సందడి చేశారు.అనంతరం మహిళలంతా డప్పు చప్పుల్లా మధ్యన ఊరేగింపుగా వెళ్లి అమ్మ వారికీ బోనాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో మేక లక్ష్మణ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ , దారం ఆదిరెడ్డి, ముత్యం శంకర్ గౌడ్, జిల్లా యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి, సంత ప్రకాష్ రెడ్డి, హరినాథ్, పున్నం సాయి, నాగులపేట సంజీవ్ , కోరేపు వెంకటేష్, కొండ బత్తిని అనిల్, బత్తిని మనోజ్ కుమార్, బండి రవి, కటకం వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాలే అభివృద్ధికి ఆధారం: కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి



**తెలంగాణ స్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, జూన్ 15, మనవార్త**

మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ ప్రాంతంలోని వివిధ కాలనీలో సీ సీ రోడ్డు,భూగర్భ డ్రైనేజీ పనులుపవనగిరి కాలనీ ఫేస్ -2 లో సి.సి రోడ్డు పనులను జీ ఎచ్ ఎం సీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి అన్ని కాలనీల సంక్షేమ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. దినదిన అభివృద్ధి చెందుతున్న కాలనీలకు కనీస మౌలిక సదుపాయాలను ఎలక్షన్ లో ఇచ్చిన హామీల ప్రకారంగా ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. జిహెచ్ఎంసి నుంచి వస్తున్న నిధులకు సంబంధించి స్వయంగా జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ చెప్పిన సమస్య వద్దకు వచ్చి సమస్యను పరివేక్షించి తక్షణమే నిధులు మంజూరు చేస్తూ సహకారం అందిస్తున్నందుకు వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా కాలనీవాసులు జిహెచ్ఎంసి కౌన్సిల్లో, అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేసి మా కాలనీలు అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్నందుకు కాలనీ సంక్షేమ సభ్యులు కార్పొరేటర్ కి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఇంకా కొన్ని కాలనీలలో స్ట్రీట్ లైట్లు, ప్రధాన ప్రాంగణాల వద్ద హైమాస్ట్ లైట్లు, విద్యుత్ స్తంభాలు సి.సి రోడ్డులు, భూగర్భ డ్రైనేజీ కొరకు అర్జీ పెట్టడం జరిగింది. తొందరలోనే దశలవారీగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు కృష్ణ గౌడ్,మురళీధర్ రెడ్డి, సాయిలు గౌడ్, నరసింహ, వేణుగోపాల్ రెడ్డి, జాన్, కుమారా స్వామి,రమణ రెడ్డి, వెంకటేష్,రామ్ గోపాల్, సందీప్, కాలనీవాసులు,బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



**-లి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి...**

**తెలంగాణ స్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, జూన్ 15, మనవార్త.**

సీనియర్ సిటిజన్ ల సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర సీనియర్ సిటిజన్స్ సమావేశం నాచారం లోని ఎచ్ ఎం టీ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,ఎమ్మెల్సీ కోదండ రామ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు నరహింహ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఎల్లారెడ్డి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సాయి జెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పదివేలు ఆర్థిక సహాయం



**-మృతునికి ప్రగాఢ సానుభూతి తెలిపిన రేణుక గోపి...**

**-రేణుక అక్షర మహిళా మండలి కమిటీది ప్రోత్సాహం...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 15 (మనవార్త ప్రతినిధి )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం కూనవరం పంచాయతీ రేగుల గండి గ్రామానికి చెందిన కుంజా జగన్ (40) మణుగూరు సింగరేణి కాంట్రాక్ట్ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తూ ఉండేవాడు, విధులు సమయపాలన పూర్తి చేసుకున్న తరుణంలో కొంత వ్యవసాయ పనులలో కూడా నిమగ్నమయ్యేవాడు, అదే తరుణంలో శనివారం రోజున వ్యవసాయ పొలం పనుల్లో నిమగ్నమై ఉన్న తరుణంలో అకాలములో వచ్చిన గాలి దుమ్ములకు అకస్మాత్తుగా పిడుగు పడటంతో ఒక్కసారిగా మృత్యువాత పడ్డాడు, మృతునికి భార్య, నలుగురు పిల్లలు ఉన్నారు, ఇంటికి పెద్దదిక్కుని కోల్పోయాము అని కుమిలిపోతున్న తరుణంలో మాజీ కేంద్రమంత్రి రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుకా చౌదరి స్పందించి స్థానిక మాజీ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గురజాల గోపిని పరిశీలించమని ఆదేశాలు జారీ చేసిన తరుణంలో, రేణుక అక్షర మహిళ మండలి అధ్యక్షురాలు కల్పితం చేసుకొని గురజాల గోపి ఆధ్వర్యంలో మానవతా దృక్పథంతో మహిళ అధ్యక్షురాలు తో కలిసి గురజాల గోపి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి ఔరా అనిపించారు, పెద్ద దిక్కును కోల్పోయిన కుటుంబానికి రేణుక అక్షర మహిళా మండలి తో పాటు మాజీ మండల కాంగ్రెస్ నాయకులు గురజాల గోపి తోడుగా ఉండటం వారికి ఎంతో బలాన్ని చేకూర్చిందని స్థానికులు చెప్పుకొస్తున్నారు, ఇలాంటి మరెన్నో సేవలు రేణుక చౌదరి ఆధ్వర్యంలో స్థానికంగా ఉన్న రేణుక అక్షర మహిళా మండలి మరియు స్థానిక మాజీ మండల కాంగ్రెస్ నాయకులు గోపి తో ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు చేపట్టాలని పలువురు ప్రోత్సహించారు ఈ కార్యక్రమంలో రేణుక అక్షర మహిళ మండలి అధ్యక్షురాలు పూణెం సరోజా సౌజన్య షబానా శ్యామల రేణుక రమణ మరియు మైనార్టీ అధ్యక్షులు నృద్దిన్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి షరీఫ్ పార్టీ కార్యకర్తలు స్థానికులు సహాయ కార్యక్రమంలో పాల్గొన్నారు

## తలకొండపల్లి,వెల్జల్, గట్టి ఇప్పలపల్లి, రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమం






**జూన్ 15 మనవార్త ప్రతినిధి**

తలకొండపల్లిమండలంలోసోమవారం16 తేదీనాడు మధ్యాహ్నం 2:45 గంటలకు. అలాగే వెల్జాల్. గట్టి ఇప్పలవల్లి గ్రామలలోని రైతు వేదిక భవనంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖాముఖికార్యక్రమంనిర్వహించడంజరుగుతుంది. కావున రైతులు ప్రజలు,నాయకులు ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అందరూ రైతులను కూడా తీసుకొని వచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్నివినిపించవలసిందిగా కోరుతున్నాను.రైతు భరోసా కోసం కొత్తగా పొలం పాస్ బుక్ వచ్చి రైతు భరోసా రానివారు రైతువేదికలలో పొలం పాస్ బుక్ ఆధార్ కార్డు బ్యాంక్ పాస్ బుక్ మొబైల్ నెంబర్ వంటి వివరాలు రైతు వేదికలలోసమర్పించవలసిన మనవి.చివరి తేదీ 20-6-25 తలకొండపల్లి మండల అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.

## ఉత్తమ సేవా అవార్డు అందుకున్న డాక్టర్ జితేందర్




**కొడిమ్యాల:జూన్ 15 మన వార్త ప్రతినిధి శ్రీనివాస్**

గవర్నమెంట్ ఆసుపత్రిలో పది సంవత్సరాలనుండి దాదాపు ఆరు వెయ్యిలకు పైగా సర్జరీలు విజయవంతంగా పూర్తి చేసి ఎంతో మంది ప్రాణాలను కాపాడినందుకు గవర్నమెంట్ ఆసుపత్రి వారి తరుపున అత్యున్నత ఘనత కనబరచిన సర్జన్ డా,,పి. జితేంధర్ ఎం ఎస్,జనరల్ సర్జన్ గారిని గుర్తించి ఈ రోజు హైదరాబాద్ లో సుమన్ టివి తెలంగాణ వారి ఆధ్వర్యంలో ద బెస్ట్ డాక్టర్ అవార్డును ఎం ఎల్ సి అద్దంకి దయాకర్ గారి చేతుల మీదుగా అందుకున్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యం కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్



**కల్వకుర్తి.జూన్ 15 మనవార్త ప్రతినిధి**

కల్వకుర్తి పట్టణంలోని 20. 21వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇళ్లకు శంకుస్థాపన చేసిన కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజల అభివృద్ధి అంటేనే కాంగ్రెస్ పార్టీ అని ప్రజా ప్రభుత్వమని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల తొలి విడత కార్యక్రమంలో అర్హులైన పేద ప్రజలకు ముగ్గు పోసి ఇల్లును ప్రారంభించారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ప్రభుత్వం ద్వారా అందరికీ అభివృద్ధి ఫలాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అందరూ సహకరించాలని వారు కోరారు. సంవత్సరంనర కాలంలోనే అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేసి అభివృద్ధి పథంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కల్వకుర్తి నియోజకవర్గాన్ని ముందుకు తీసుకు తీసుకెళ్తున్నారని వారు అన్నారు. రానున్న రోజుల్లో నాలుగు విడుదల లో అందరికీ ఇందిరమ్మ ఇల్లు అందే విధంగా కృషి చేస్తానని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ తో పాటు మిరియాల శ్రీనివాస్ రెడ్డి. మల్లేపల్లి జగన్.పోల ప్రవీణ్ కుమార్. గోవింద్ ఆంజనేయులు. షాకీర్. పద్మ చిన్న. రామరాజు. సుభాని. రాహుల్. రామకృష్ణ. చిత్తారి శ్రీనివాసులు. బాతుక శీను. సాయికిరణ్. రామకృష్ణ డిష్. భోజరాజు శీను. సైదులు యాదవ్. సైదులు గౌడ్. కమలాకర్. శివప్రసాద్. జంబుల శ్రీకాంత్. ప్రశాంత్.పర్షపాకుల శేఖర్. శివ. చున్నుమియా. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.20. 21 వ వార్డు ఇంద్రమ్మ ఇల్లు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉప ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకలు



**జమ్మికుంట, జూన్ 15( మన వార్త ప్రతినిధి):**

తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పుట్టినరోజు వేడుకలు కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్ష లు మోలుగూరి సదయ్య ఆద్వర్యంలో పార్టీ శ్రేణులు పట్టణంలోని పాత అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి లు గూడపు సారంగపాణి, మదన్ రావు, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ సజ్జు, జమ్మికుంట మండల అధ్యక్షులు రాజేశ్వరరావు, ఇల్లంతకుంట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండారపు సాయి, జమ్మికుంట మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాచపల్లి సాగర్, ఇల్లంతకుంట దేవస్థానం డైరెక్టర్ గోపి, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు మానుపాటి సూర్య, తిరుపతి గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొనగంటి రవీందర్, కనుమల రామకృష్ణ, పోతుల రాయమల్లు, గుర్రపు ప్రవీణ్, నాగులపల్లి శ్రీనివాసు, ఉడుముల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పీసా చట్టాన్ని ఉల్లంఘించిన సీతారాంపురం ఇసుక క్వారీ అనుమతులు రద్దు చేయాలి



**వెంకటాపురం జూన్ 15 మనవార్త**

ఆదివాసీ సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల అధ్యక్షులు తుర్స కృష్ణబాబు జూన్ నెల 14 తేదీన వెంకటాపురం మండల కేంద్రంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల ఉపాధ్యక్షులు తాటి రాంబాబు అధ్యక్షతనలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు తుర్స కృష్ణ బాబు మాట్లాడుతూ ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతాలలో పీసా చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాల్సిన అధికారులు వెంకటాపురం మండలం సీతారాంపురం గ్రామం ఆలుబాక ( జి )పీసా హెబిటేషన్ పరిధిలో ఉంది. కానీ అధికారులు పీసా చట్ట నిబంధనలు ఉల్లంఘించి వేరే పీసా అయినటువంటి బోధపురం గ్రామంలో పీసా గ్రామ సభను తప్పుగా నిర్వహించడం జరిగినది.పిసా నిబంధనలు పాటించలని ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ హైదరాబాద్ వారి ఆదేశాలు జారీ చేశారు.సీతారాంపురం గ్రామం ఆలుబాక (జి) పీసా హెబిటేషన్ పరిధిలోనికి వస్తుందని అన్నారు.కానీ అధికారులు పీసా నిబంధనలకు విరుద్ధంగా బోధపురం గ్రామంలో వేరే హెబీటేషన్ అయిన గ్రామంలో పీసా గ్రామ సభను నిర్వహించి జిల్లా పరిపాలన అధికారికి తప్పుడు నివేదిక పంపించడం జరిగినది.జాయింట్ సర్వేలో జియో కోవర్డ్ నెట్స్ కూడా తప్పుగా నివేదిక పెట్టి ఆలుబాక లో తీయాల్సిన ఇసుక ను వేరే పీసా హెబీటేషన్ అయిన బోధపురంలో ఇసుకను తీయడం అనేది పూర్తిగా పీసా చట్ట విరుద్ధమని అన్నారు. తప్పుడు పిసా గ్రామసభను నిర్వహించి తప్పుడు తీర్మానాన్ని ఉన్నత అధికారులకు నివేదిక పంపిన మండల ఎంపీడీఓ, బోధపురం గ్రామపంచాయతీ సెక్రటరీ ను సస్పెండ్ చేయాలని అలాగే సీతారాంపురం ఇసుక క్వారీ అనుమతులపై ములుగు జిల్లా కలెక్టర్ ఐటిడిఏ పిఓ సమగ్ర విచారణ జరిపి వారి అనుమతులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ ఈ కార్యక్రమంలో వెంకటాపురం మండల అధ్యక్షులు తుర్స కృష్ణ బాబు,ఉపాధ్యక్షులు తాటి రాంబాబు,బొగ్గుల ప్రశాంత్, తాటి నాగరాజ్, సురిటీ సందీప్, రఘు, సంజయ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# భగీరథ మహర్షి అందరివాడు



**– పట్టుదలకు మారుపేరు సగర జాతి...**

**– నగర నంఘం నూతన మండల అధ్యక్షుడుగా వేముల వెంకటయ్య...**

**వనపర్తి జిల్లా,జూన్15(మన వార్త ప్రతినిధి జి.రవికుమార్)**
కఠోర తపస్సుతో గంగను దివి నుంచి భువికి తీసుకువచ్చిన భగీరథుడు అందరివాడని సగర సంఘం నూతన మండల అధ్యక్షుడు దంతనూరు వేముల వెంకటయ్య అన్నారు. ఈ మేరకు వనపర్తి జిల్లా మదనాపురం మండలం దంతనూరు గ్రామానికి చెందిన వేముల వెంకటయ్య సాగర సంగం మండల అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి సగర సంఘం కుల పెద్దలు సత్యం, చీర్ల పెద్దనాగులు,సుగురు మురళి,కురుమూర్తి సమక్షంలో ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు వేముల శివ నారాయణ, ఉపాధ్యక్షులు శంకర్,ప్రధాన కార్యదర్శిగా కృష్ణ,కోశాధికారిగా కిరణ్ మరియు సంయుక్త కార్యదర్శులు మరియు ప్రచార కార్యదర్శులు మరియు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షుడు దంతనూరు వేముల వెంకటయ్య మాట్లాడుతూ... సగర జాతి పట్టుదలకు మారుపేరుగా ఉంటుందని పేర్కొన్నారు. మనిషికి నాగరికతను నేర్పిన జాతి సగర జాతి అన్నారు. ముఖ్యంగా భగీరథ మహర్షి తన తపస్సుతో దివి నుంచి భువికి గంగను తీసుకొచ్చారని గుర్తు చేశారు.

# ఘనంగా జరిగిన గ్రామ దేవతలకు బోనాలు



**తూప్రాన్ జూన్ 15 (మన వార్త ప్రతినిధి, వి. ఆంజనేయులు గౌడ్)**
తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో నాలుగు రోజులపాటు కొనసాగనున్న జాతర ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. శివశక్తుల శిగాలు, పోతరాజుల నృత్యాలతో మల్కాపూర్ గ్రామం మారుమోగింది. ఆదివారం ఉదయం బొడ్రాయికి అత్యంత భక్తిశ్రద్ధలతో గ్రామస్తులు జలభిషేకం చేశారు. అనంతరంముత్యాలమ్మ, రేణుక మాత, నల్ల పోచమ్మ, కనకదుర్గమ్మలకు మహిళలు బోనాలను సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ మహాదేవి నవీన్, ఎంపిటిసి పంజాల వెంకటమ్మ, ఉప సర్పంచ్ ఆంజనేయులు గౌడ్, మాజీ సర్పంచులు జిన్న స్వామి, మామిళ్ల నర్సింలు, పల్లెపాటి పుష్పలత భూపాల్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పిట్ల చంద్రం, జిన్న వెంకటేష్, రమేష్, సత్యం, నాగరాజు, కృష్ణ, బాపురాజు తదితరులు పాల్గొన్నారు.

# భూ తగాదాలో కోడలిపై అత్త మామ దాడి కేసు నమోదు..

**జమ్మికుంట, జూన్ 15( మన వార్త ప్రతినిధి):**
భూ తగాదాలు కోడలు పై అత్త మామ దాడి చేయగా కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు. సిఐ వివరాల ప్రకారం నాగంపేట గ్రామానికీ చెందిన
బిజిగిరి లక్ష్మి తో ఆమె అత్తా లక్ష్మి మామ బాలయ్య భూ విషయంలో గొడవ పడి కోడలు లక్ష్మి పై కర్రతో అత్తా మామ దాడి చేయగా తలకు తీవ్ర గాయాలు అయ్యాయని కోడలు లక్ష్మి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# జగిత్యాల జిల్లా క్రికెట్ జట్టుకు మల్యాల విద్యార్థుల ఎంపిక




**మల్యాల, జూన్ 15(మన వార్త ప్రతినిధి)**
మల్యాల ఎక్స్ రోడ్ వద్ద ఈ నెల 14న నిర్వహించిన అండర్ 14, అండర్ 17 కేటగిరీలకు గాను క్రికెట్ సెలెక్షన్ ట్రయల్స్‌ను నిర్వహించారు. జగిత్యాల జిల్లా నలుమూలల నుండి వచ్చిన దాదాపు 150 మంది విద్యార్థులు ఈ సెలెక్షన్ ట్రయల్స్‌లో పాల్గొన్నారు. వారి ప్రతిభ ఆధారంగా ఎంపికైన విద్యార్థులు ఈనెల 20, 21, 22 తేదీలలో హైదరాబాద్ దోమలగూడ క్రికెట్ గ్రౌండ్‌లో జరగబోయే రాష్ట్ర స్థాయి టెన్నిస్ క్రికెట్ పోటీలకు జగిత్యాల జిల్లాను ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ ఎంపికలలో వాగ్దేవి హై స్కూల్ నుండి 11 మంది విద్యార్థులు ఎంపిక కావడం గర్వకారణంగా ఉంది. దీనికి కారణమైన పి.ఈ.టీ లు శేఖర్, తిరుపతి, అక్షయ్ కుమార్ లను వాగ్దేవి ప్రిన్సిపాల్ పోకల నరేష్ అభినందించారు. ఈ ట్రయల్స్‌ను జగిత్యాల జిల్లా టెన్నిస్ క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ మర్రి శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

# జర్నలిస్టుల సమస్యలపై త్వరలో ఉద్యమ కార్యాచరణ..



**– టిడబ్ల్యూజేఎఫ్ బలోపేతానికి కృషి చేయండి**

**– రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**

**కరీంనగర్, జూన్ 15 ( మన వార్త ప్రతినిధి):**
రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యలపై త్వరలో ఉద్యమ కార్యాచరణ ఉంటుందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. పాత్రికేయుల సమస్యల పై సమిష్టి పోరాటానికి సన్నద్ధం కావాలని ఆయనపిలుపునిచ్చారు. జర్నలిస్టులు ఎవరికీ భయపడకుండా నిస్వార్థంగా, నిర్భయంగా వృత్తిలో ముందుకు సాగాలని ఆయన కోరారు. ఆదివారం కరీంనగర్ లోని టీడబ్ల్యూజేఎఫ్ కార్యాలయంలో ఫెడరేషన్ జిల్లా సీనియర్ ఉపాధ్యక్షుడు నల్లగొండ సత్తయ్య అధ్యక్షతన జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ...రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా గ్రామీణ విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రాబోయే రెండు మూడు మాసాల్లో అన్ని జిల్లాల్లో యూనియన్ మహాసభలు పూర్తి చేసి పెద్ద ఎత్తున రాష్ట్ర మహాసభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఐఎఫ్ డబ్ల్యూజే కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఫెడరేషన్ ను బలోపేతం చేయాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని, పాలకుల వివక్ష వల్ల జర్నలిస్టులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడి బాధ్యతలను నల్లగొండ సత్తయ్యకు అప్పగిస్తూ జిల్లా కమిటీ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. అనంతరం సభ్యులకు రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య చేతుల మీదుగా ఫెడరేషన్ గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి కుడితాడు బాపురావు, ఫెడరేషన్ నాయకులు గాదె కరుణాకర్ రావు, సిహెచ్ వెంకట్ రాజు, అతికం రాజశేఖర్, కొమ్ము గణేష్, చట్ల శంకర్, గుండి కిరణ్, సురేష్, శంకర్ రెడ్డి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండగ



**కొడిమ్యాల:జూన్ 15 మన వార్త ప్రతినిధి శ్రీనివాస్**
కొడిమ్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు డప్పు చప్పులతో మహిళలు బోనాలతో వెళ్లి పోచమ్మ తల్లికి నైవేద్యం సమర్పించి వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని మొక్కులు చెల్లించుకున్నారు

# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసిన కాటం ప్రదీప్ కుమార్ గౌడ్



**వనపర్తి జిల్లా,జూన్15(మన వార్త ప్రతినిధి జి.రవికుమార్)**
తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను ప్రగతి భవన్లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దేవరకద్ర కాటం ప్రదీప్ కుమార్ గౌడ్ ఆదివారం నాడు ప్రగతి భవన్లో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్కను ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# 43 ఏళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు..



**ఇల్లంతకుంట జూన్ 15 (మన వార్త ప్రతినిధి):**
ఇల్లంతకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పదవ తరగతి 1981-1982 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఆదివారం రోజున ఎల్లమ్మ ఆలయంలో జరుపుకోవడం జరిగింది. 43 ఏళ్ల తర్వాత కలుసుకొని ఒకరికి ఒకరు యోగక్షేమాలు తెలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో దొంతుల శ్రీనివాస్,ఎంఈఓ దూస రఘుపతి,చిట్టి వెంకటరామిరెడ్డి,కొయ్యడ లింగయ్య,సార నారాయణ,మల్లారెడ్డి బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు. (ముఖ్యంగా ఇలా అందరూ ఒకే దగ్గర కలవడానికి ముఖ్య అతిథుడు దొంతుల శ్రీనివాస్ అని స్నేహితులందరూ శ్రీనివాసును అభినందించారు).

# పత్తికుంటపల్లి లో ఘనంగా పోచమ్మ బోనాలు..



**ఇల్లంతకుంట జూన్ 15 (మన వార్త ప్రతినిధి):**
మమ్మల్ని పిల్లా పాపలను సల్లంగా చూడు పోచమ్మ తల్లి అంటూ ఇల్లంతకుంట మండలం పత్తికుంటపల్లి గ్రామస్తులు పోచమ్మ తల్లికి ఆదివారం పెద్ద ఎత్తున ఘనంగా బోనాలు నిర్వహించారు. డప్పు చప్పులతో ప్రతి గడప నుంచి మహిళలు బోనాలను నెత్తిన పెట్టుకొని శివసత్తులు నృత్యాల మధ్య గ్రామంలోని పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని,వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో,జుట్టు శేఖర్,వినోద్,మహేందర్,రమేష్,మధు,భాస్కర్,నవీన్,లక్ష్మణ్,సురేష్నరేష్లు మహిళలు తదితరులు అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తరాలు మారిన తరగని ఆత్మీయత...




**–పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**

**కేశవపట్నం జూన్ 15 (మనవార్త ప్రతినిధి):**
కేశవపట్నం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పదవ తరగతి 1988-1989 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం చదువుకున్న పాఠశాలలో ఆదివారం రోజున జరుపుకోవడం జరిగింది. 36 సంవత్సరాల తర్వాత కలుసుకొని ఒకరికి ఒకరు యోగక్షేమాలు తెలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. చదివిన బడి పరిసరాలను చూసి భావోద్వేగానికి గురయ్యారు. నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ చదువుతో ఈ రోజున వివిధ స్థాయిలో ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులకు శాలువతో మెమొంటోలతో సత్కరించి వారి ఆశీస్సులు స్వీకరించారు. 36 ఏళ్ల తర్వాత అందరు కలుసుకోవడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు.

# గ్రామ దేవతల కృపతో ప్రజలు ఆనందంగా ఉండాలి



**–మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి...**

**–చిన్న శంకరంపేట జూన్ 15...**

**(మన వార్త ప్రతినిధి నరేందర్)**
చిన్న శంకరంపేట మండలంలోని అంబాజీపేట, వెంకట్రావుపల్లి,రుద్రారం,గ్రామాల్లో ఆదివారం నిర్వహించిన అమ్మవార్ల బోనాల ఉత్సవాల్లో మెదక్ బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మహిళల తో కలిసి బోనం ఎత్తుకొని అమ్మవార్లకు సమర్పించారు. అనంతరం ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ దేవతల కరుణా కటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి ని శాలువాలతో ఘనంగా సన్మానించారు,ఈ కార్యక్రమంలో తాజా మాజీ జడ్పిటిసి పట్లోరి. మాధవి రాజు,మండల మాజీ రైతు బంధు అధ్యక్షులు లక్ష్మ రెడ్డి, మాజీ సర్పంచ్ లు , శ్రీనివాస్ రెడ్డి, సాన సాయిలు, పోచయ్య, మంచాల లక్ష్మణ్, నాయకులు సుధాకర్ రావు, ఏమ చంద్రం, గౌండ. స్వామి, బాగా రెడ్డి, సంజీవ రెడ్డి, భూపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ఏమ శ్రీనివాస్, ప్రసాద్, రాజ్ కుమార్, నరేష్,నాగరాజు, నవీన్, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పేరుకు వికలాంగుడైన తాను చిన్నతనం నుండే అనేక రకాల కవితలు రాసూ



**–ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్నాడు వికలాంగుడు ఓదెల నరేష్...**

**–ఫాదర్స్ డే సందర్భంగా నాన్న గురించి కవిత రాసిన వికలాంగుడు ఓదెల నరేష్....**

**వేములవాడ జూన్ 15 ( మనవార్త ప్రతినిధి ప్రవీణ్ )**
కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్షకుర్తి గ్రామానికి చెందిన ఒక మధ్య తరగతి కుటుంబానికి చెందిన వికలాంగుడు ఓదెల నరేష్ తాను చిన్నతనం నుండి అనేక రకాల కవితలు రాస్తూ ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్నాడుఆదివారం రోజున ఫాదర్స్ డే సందర్భంగా నాన్న గురించి కవిత్వం రాస్తూ.. ఇటు సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ తన ఆర్థిక సోమతకు ఇప్పటికీ ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి ఆదర్శంగా నిలుస్తున్నాడుఫాదర్స్ డే సందర్భంగా సంబంధించిన ఒక కవితను యువత పలు సామాజిక మాధ్యమాలు పోస్ట్ చేయగా తెగ చక్కర్లు కొడుతుంది ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలు జిల్లాలోని పలువురు ప్రముఖులు కవులు కళాకారులు యువత వికలాంగుడు ఓదెల నరేష్ ప్రతిభను కొనియాడుతూ అభినందించారు....